teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 278 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 15 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నేడు గిరిజనులకు ప్రత్యేక సెలవు మంజూరు

**సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నేడు సెలవు**



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ప్రకటన జారీ చేసింది. నేడు గిరిజనులకు ప్రత్యేక సెలవు మంజూరు చేసింది. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించింది. రాష్ట్రంలోని బంజారా గిరిజన ఉద్యోగులకు ఈరోజు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇస్తున్నట్టు ఆదేశాలు చేసింది. అన్ని ప్రభుత్వ శాఖల్లోని బంజారా ఉద్యోగులకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు సేవాలాల్ మహారాజ్




## పీఏసీఎస్ పాలక వర్గ గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం

**మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలక వర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మొత్తం 904 సహకార సంఘాలు కాలపరిమితితోపాటు 9 డీసీసీబీ

మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు




స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి.

**బిసి నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు**

**కులగణన సర్వే ద్వారా లబ్ది పొందాలన్న ఎత్తుగడలు**





దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న

మిగతా 2 లో


## ప్రధాని మోడీ కన్వర్టెడ్ బీసీ

**ప్రధాని మోడీ “కులం” పై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గాంధీ భవన్ లో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ బీసీ కాదని కన్వర్టెడ్ అని అన్నారు. 2002 వరకు ఉన్నత వర్గాల్లో మోడీ

మిగతా 2 లో






## ఫిబ్రవరి 15 నుంచి యూపీఐకి కొత్త నిబంధనలు

లావాదేవీల కోసం కొత్త మార్గదర్శకాలను జారీ

02

## ఐదేళ్ల తర్వాత పునఃప్రారంభమైన ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల చొరవతో 4,637కోట్ల విడుదల**



నల్గొండ, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): కరవు, ఫ్లోరైడ్ పీడిత నల్లగొండ జిల్లా రైతులకు, ప్రజలకు సాగు, తాగునీరందించేందుకు చేపట్టిన ఎలిమినేటి మాధవరెడ్డి ఎస్ఎల్బీసీ సొరంగం

మిగతా 2 లో






## కాంగ్రెస్ - బీజేపీ పార్టీలకు బీఆర్ఎస్ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు

**బీఆర్ఎస్ ఎక్స్ అధికారిక ఖాతా ద్వారా ఆసక్తికర పోస్ట్**

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ఫిబ్రవరి 14వ తేదీన ప్రేమికులందరికీ ఎంతో ప్రత్యేకం. ప్రపంచవ్యాప్తంగా శుక్రవారం వాలెంటైన్స్ డే నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్- బీజేపీ పార్టీలకు వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు చెప్పింది. శుక్రవారం బీఆర్ఎస్ ఎక్స్ అధికారిక ఖాతా ద్వారా ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. తెలంగాణలో ఎన్నో

మిగతా 2 లో

## విద్యాశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా

**అధికారులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు**

**వారం రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ**



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): విద్యాశాఖ అధికారులతో సచివాలయం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా అధికారులకు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాలపై

మిగతా 2 లో



## నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం

**పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు**

బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు కీలక ప్రకటన చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో హరీష్ రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్ల కోసం మరో పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు.

సంగారెడ్డి, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేదాకా

మిగతా 2 లో



02

## రెండు కళ్ల సిద్ధాంతంతో కాంగ్రెస్ పాలన

కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయాలు
కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

## ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చాం

ఉద్యమంలో ప్రజలు “టిజీ” గుండెల మీద రాసుకున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన



05



## ప్రభుత్వం చేపట్టిన ప్రతి పనిపై విపక్షం దుష్ప్రచారం

సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

02




## ఎనర్జీ రంగంలో రాష్ట్రాన్ని లీడర్‌గా నిలపాలి

**పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్ గా నిలపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్

మిగతా 2 లో

## శిథిలావస్థలో గ్రంథాలయ భవనం

**నేరేడుచర్లలో నూతన గ్రంథాలయాన్ని నిర్మించాలి**


**సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్**




సూర్యాపేట, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో 45 సంవత్సరాల పూర్వం నిర్మించిన గ్రంథాలయం శిథిలావస్థకు చేరి పాఠకులకు అసౌకర్యంగా ఉన్నందున వెంటనే నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రంథాలయాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడుతూ విద్యాలయాల తర్వాత నిరుద్యోగులకు, పాఠకులకు దేవాలయాలుగా విరాజిల్లుతున్న ఈ గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా లేకపోవడంతో పాలకీడు నేరేడుచర్ల మండల యువత మిర్యాలగూడ, హుజూర్నగర్ ప్రాంత లైబ్రరీలకు రోజు వెళ్లి చదువుకుని రావలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యను తీర్చేందుకు గత ప్రభుత్వంలో నూతన భవన నిర్మాణం ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేసిన నేటికీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో ఇప్పటివరకు నిర్మాణం చేపట్టలేదు. దీంతో అసౌకర్యంగా ఉన్న ఇండ్లలో చదువుకోలేక గ్రంథాలయాలలో చదువుకోవాలనుకున్న నిరుద్యోగ యువతకుఉపయోగపడకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి అదనపు భారం ఏర్పడుతోందని వెంటనే నిర్మాణం చేపట్టి నిరుద్యోగ యువతకు, పాఠకులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, కాసాని నాగరాజు, నవీన్, మన్సూర్, వంశీ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు

**టీజీఎస్ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి**



సూర్యాపేట, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జరిగే రెండవ అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16న తెల్లవారుజామున ప్రారంభమై ఈ నెల 20 వరకు జాతర కొనసాగను ందని తెలిపారు. లింగమంతుల స్వామి వారి జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. సూర్యాపేట నుండి పెద్దగట్టు జాతరకు బస్సు టికెట్ ధర పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.20 అని తెలిపారు. జాతరకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం, సుఖవంతమని అన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**సైబర్ మోసాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930**

**యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి**

**సూర్యాపేట షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ**



సూర్యాపేట, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్సై నీలిమ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు షీ టీమ్స్, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దుఅని, బ్యాంక్ ఖాతా ఏటీఎం, ఓటిపి వివరాలు అపరిచితులకు తెలపవద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు అన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు నమోదు చేయొద్దు అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇచ్చినట్లయితే మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దుఅని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించ వద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ప్రిన్సిపల్, బోధన సిబ్బంది, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య, షీ టీమ్స్ ఏఎస్ఐసాలయ్య, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు అవస్థలు

- ఆయకట్టు రైతులకు సాగునీటి గండం
- ఏనుకుంట రిజర్వాయర్ కాలువల్లో సాగునీరు పారుతున్నట్లు రికార్డులలో
- ఆగమైన ఆయకట్టు చివరికి నీరందడం భ్రమ!
- పాలకులు ఎన్నికల వాగ్దానాల్లో అధికారం చేపట్టాక మర్చిపోవడం
- కాలువలు ఇలా.. నీరు పారేదెలా?
- చివరి ఆయకట్టు రైతులకు తప్పని కష్టాలు
- పట్టించుకోని అధికారులు పాలకులు
- కాలువల్లో నిండిపోయిన సిల్టు, పిచ్చిమొక్కలు దెబ్బతిన్న కాలువలు
- నిర్వహణ మరిచిన నీటిపారుదల శాఖ అధికారులు
- నీరు లేక.. కూలీలుగా మారుతున్న రైతులు



దేవరకద్ర ప్రతినిధి,ఫిబ్రవరి14(తీన్మార్ న్యూస్) సమస్తజీవులకు నీరే జీవనాధారం సాగు చేయాలన్నా,జీవనం సాగించాలన్నా నీటి ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. పట్టుకొమ్మల్లాంటి పల్లెలు పచ్చగా ఉండాలన్నా సాగు,తాగు నీరే కీలకం.అలాంటి పల్లెలలకు ఇప్పుడు సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. వనపర్తి జిల్లా మదనాపురం,కొత్తకోట మండలం పరిధిలోని భారీ నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్టు-2 ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని సాగు నీటి కాలువల్లో పూడికలు తీయకపోవడంతో పంటలకు నీళ్లు అందక రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయకట్టు సాగు కింద వున్నా వడ్డె వాటా,వడ్డేవాటతండా,
తీర్మాలయపల్లి,అజ్జకొల్లు గ్రామ శివారులోని రైతులకు ఆయకట్టు సాగునీటి అందకపోవడం ఎండలుపెరుగుతుండటం,ఇప్పటికే నీటి ఎద్దడి ఎదురవ్వడంతో వరి పంట ఎలా పూర్తవుతుందన్న ఆందోళన సాగుదారుల్లో నెలకొంది.నీటి పారుదల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఆఫీసుకే పరిమితం అవుతున్నారు. తప్పా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో చూడడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టు నీళ్లు ఇస్తే ఎలా పోతాయన్న ఆలోచన కూడా చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఆయకట్టు ప్రాంతంలో వరిసాగుకు నీటి అవసరాలు పెరగడంతో చివరి భూములకు సాగునీరు అందక అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలా సాగునీరు ఏటా తమకు ఇదే దుస్థితి ఎదురవుతోందని రైతులు వాపోతున్నారు. తమ పంట పొలాలకు సాగునీరు అంది తమ బీడు భూములు సైతం సస్యశ్యామలం అవుతాయనే ఆశ నిరాశగానే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ దశలోనే నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు కాంట్రాక్టర్లకు పదేపదే స్థానిక రైతులుసూచనలు,ఆదేశాలు,ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం,అధికారులు నిర్లక్ష్యంగా కారణంగా చివరి రైతు వరకు నీళ్లువెళ్లలేకపోతున్నాయని అంటున్నారు. ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారని ఆరోపణ వ్యక్తం అవుతుంది.పంట చేతికి వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్లుగా కాల్వల మరమ్మతులకు నోచుకోలేదని దాని ఫలితమే తాము ఈ దుస్థితి



ఎదుర్కొంటున్నామని కోరుతున్నారు.

### పుష్కలమైన సాగునీటి వనరులు అధికారులు పాలకుల నిర్లక్ష్యం

పుష్కలమైన సాగునీటి వనరులు ఉన్న,సాగునీటి అభివృద్ధిలోకి తీసుకురావడంలో అధికారులు పాలకుల నిర్లక్ష్యం కారణంగా సాగునీరు అందని దుస్థితి నెలకొంది. దీంతో గత కొన్నేళ్లుగా కరువుఛాయలతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.సాగునీటి కాలువ చూసినా సిల్టు, పిచ్చిమొక్కలు,మట్టి,ఇసుకతో నిండిపోయి నీళ్లు ముందుకు వెళ్లలేని విధంగా తయారయ్యాయి. పూడికతో నిండిపోయిన కాలువల్లో నీరు ఎలా పోతుందో నీటి పారుదల శాఖ అధికారులకే తెలియాలి. ఒకవేళ ప్రభుత్వం నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తే ఈ కాలువల్లో నీరు ఎలా పోతుందని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. కాగితాల వరకు ఒక రిపోర్టు,క్షేత్ర స్థాయిలో మరొకటి ఉంటుందని ప్రజలు,ప్రజా సంఘాలు, మేధావులు అంటున్నారు. కాలువలు కూలిపోయి, పిచ్చిమొక్కలతో నిండిపోయి ఉన్నా ఉన్నత అధికారులకు కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల వాగ్దానాల్లో ఆయకట్టు సాగునీటి అభివృద్ధి కోసం హామీలిచ్చిన నేతలు తీరా అధికారం చేపట్టాక మరిచిపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సాగునీరు లేకుండాపోయింది. ఫలితంగా పంటలకు సాగునీరు అందక కరువు ఏర్పడి బీడు భూములుగా మారుతున్నాయి. గ్రామంలోని పంట కాలువలు శిథిలా వస్థకు చేరుకున్నాయి. ఆయకట్టు ప్రధాన కాలువ నుంచి చివరి ఆయకట్టుకు నీరందించే పంట కాలువ లు దెబ్బతిన్నాయి. లైనింగ్ దెబ్బతిన్నది.కాలువల మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. అధికారులు చొరవ చూపి సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.





# పెద్దగట్టు జాతర నిర్వహణకు అంతా సిద్ధం

**ఫిబ్రవరి 16 నుండి 20 వరకు పెద్దగట్టు జాతర**

**భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు**

**సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన దురాజ్ పల్లి పెద్దగట్టు లింగామంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. శుక్రవారం పెద్దగట్టుపై జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ గతంలో కంటే భక్తులు అధికంగా జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ఏర్పాట్లను చేశామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించేందుకు రెండువేల మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు . అలాగే ప్రత్యేకంగా వందమందితో షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . జాతర పరిసర ప్రాంతాలలో మొత్తం 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు. దేవాదాయశాఖ ద్వారా శానిటేషన్ సిబ్బందిని నియమించడం జరిగిందని షిఫ్టుకు 30 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో 90 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఐదు రోజులపాటు పనిచేస్తారని తెలిపారు.మరో 37 మంది అధికారులు పర్యవేక్షిస్తారు అన్నారు. జాతరలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా 110 మంది విద్యుత్ అధికారులు, సిబ్బందితో 9 లొకేషన్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ప్రధాన పైప్ ద్వారా భక్తులకు త్రాగు నీరు అందిస్తామని, ఇందులో భాగంగా గుట్ట కింది భాగంలో 20వేల లీటర్ల,గుట్టపై ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేసి నీటిని అందిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం గుట్ట పరిసర ప్రాంతాలలో 25 చోట్ల నల్లాలను, 12 చోట్ల టబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 24 మంది డాక్టర్లతో పాటు 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, మూడు అంబులెన్సును అందుబాటులో ఉంచామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో 60 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 200 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. గుట్ట వద్ద మూడు అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఐదు రోజులపాటు ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. గుట్ట పరిసర ప్రాంతాల్లో ఫుడ్ కమిటీలు పర్యవేక్షిస్తాయని కలుషిత ఆహార పదార్థాల నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. సిబ్బందికి కేటాయించిన షిఫ్ట్ ల ప్రకారం విధులకు హాజరు కావాలని 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జాతరలో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. జాతరలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే సూర్యాపేట ఆర్డిఓ, జాతర నోడల్ అధికారి వేణుమాధవ్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమావేశ అనంతరం అధికారులతో కలిసి జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, సిపిఓఎల్ కిషన్, జిల్లా వైద్యాధికారి కోటాచలం, సూర్యాపేట డిఎస్పి రవి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, దేవాలయ ఈవో కుశలవయ్య, ఇంట్రా ఈఈ శ్రీనివాసరావు, గ్రిడ్ఈఈ కర్ణాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి పాలరాజ్, ఎడిఈ రాములు నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి నారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

## రాష్ట్ర విద్య శాఖ సెక్రటరీ యోగితా రాణా
## సర్వశిక్షఅభియాన్ నిధుల వినియోగం అభివృద్ధి పనుల పై జూమ్ ద్వారా సమీక్షా
## పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర విద్య శాఖ సెక్రటరీ యోగితా రాణా అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో జరిగిన జూమ్ సమావేశంలో వరంగల్ కలెక్టరేట్ నుండి కలెక్టర్ డా.సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ మాట్లాడుతూ పీఎం శ్రీ (ప్రై మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) సర్వ శిక్ష అభియాన్ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడోత్సవాలు, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను దర్శించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సర్వ శిక్షణాభియాన్ పథకం క్రింద జిల్లాలకు కేటాయించిన నిధులను కూడా త్వరితగతిన వెచ్చించి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమగు సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధి లో పీఎం శ్రీ పథకం కింద 16 పాఠశాలలను ఎంపిక చేసి ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా చేపట్టిన పనుల్లో కొన్ని పూర్తయినాయని, కొన్ని పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా సర్వ శిక్ష అభియాన్ క్రింద మంజూరైన నిధులను కూడా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా పాఠశాలలకు అభివృద్ధి పనుల చెల్లింపు నిమిత్తం నిధులను కూడా కేటాయించినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ మొదటి సం. విద్యార్థులకు ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం




ములుగు జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదివే వైద్య విద్యార్థుల పాఠ్యాంశములలో భాగంగా ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం అనగా కుటుంబ దత్తత కార్యక్రమంను జాకారం గ్రామంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇంటింటికి తిరిగి వారి కుటుంబ ఆరోగ్య, తాగునీటి వసతి,మరియు గృహపరిసరాల పరిశుభ్రత, మొదలగు విషయాలను సేకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్పతి , ఎస్ పి ఎం డిపార్ట్మెంట్ డాక్టర్ శివాని గారు డాక్టర్ భవాని గారు ఆరోగ్య విద్యా బోధకులు, బి. తిరుపతయ్య, సిహెచ్ భాస్కర్ వైద్య విద్య మొదటి సంవత్సరంవిద్యార్థులు , మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర అన్ని ఏర్పాట్లతో సందడి

### జిలా కలెకర్ దివాకర్ టి.ఎస్



ములుగు జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6:00 నుండి రాత్రి 9:00 వరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకుంటున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్ల్యూఓ శిరీష, ఐటి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్ కుమార్, పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు సౌకర్యాల కల్పన ముఖ్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాల కల్పన ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, విద్యా, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ప్రణాళిక, ఎస్సి, బిసి, మైనారిటీ, కెజిబివి, సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ఇచ్చిన అధికారులు అందచేసిన ప్రతిపాదనలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులు, సౌకర్యాలు కల్పనపై అందచేసిన ప్రతిపాదనలకు సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వసతి గృహాల్లో త్రాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వసతి గృహాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, కమిటీలు క్రమం తప్పక ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు క్రమం తప్పక వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీలు చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు వెలకట్టలేని సంపద అని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు పెట్టొద్దని, వేసవిలో త్వరగా పాడై పోయే అవకాశం ఉందని ఎప్పటి కపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సిపిఓకు అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ,ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, గిరిజన సంక్షేమ శాఖ అకడమిక్ మోనిటర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.



## రాణి రాములు దంపతుల కుమారుడు పుట్టినరోజు వేడుకలకు హాజరైన పలువురు నేతలు, ప్రముఖులు



వెంకటాపూర్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండలంలోని నందిపహాడ్ (లింగాపూర్) గ్రామంలోని మడకం రాణి- రాములు దంపతుల కుమారుడు పుట్టినరోజు మరియు కుమార్తె కర్ణవేధన కార్యక్రమానికి హాజరై, చిన్నారులను ఆశీర్వదించి, బట్టలను ప్రధానం చేసిన అంతర్ రాష్ట్ర ఆదివాసి ప్రజా సంక్షేమ వేదిక ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శానబోయిన అశోక్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు వి.చంద్రకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బుర్ర సమ్మయ్య, కూరెళ్ళ రామాచారి, పిఏసీఎస్ చైర్మన్- మాడుగుల రమేష్, దుగ్యాల రత్నాకర్ రావు,లింగాపూర్ గ్రామ కమిటీ నాయకులు కారం సతీష్, జోడు శ్రీనివాస్, బీస సమ్మయ్య, మడకం నరేష్, నాగరాజు, కోసా,తదితర నాయకులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు



పరకాల, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం పరకాల పట్టణ అంబేద్కర్ సెంటర్ రాజీపేటకు చెందిన గోవింద శ్రీనివాస్ డైరెక్షన్లో శివం షార్ట్ ఫిలిం వారు తీస్తున్న డీ డాటర్ అనే షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ సోదా రామకృష్ణ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో అనేకమంది సినిమా రంగంలో నైపుణ్యం కలిగి ఉన్నారు. పరకాలలో రాజీపేట కు చెందిన గోవింద శ్రీనివాస్ షార్ట్ ఫిలిం తీయడం ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ షార్ట్ ఫిలిమ్స్ యువతకు,ప్రజలకు నచ్చేటట్టు ఉండాలని, ఇలాంటి ఎన్నో షార్ట్ ఫిలిమ్స్ తీసి తెలంగాణ నుంచి సినిమా చిత్ర పరిశ్రమ రంగంలో అడుగు పెట్టాలని కోరుకుంటూ మీలాంటి కళాకారులకు నా వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల రమేష్, నల్లెల్ల అనిల్ కుమార్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, మేకల దేవయ్య, ఏకు బొబ్బిలి,గూడెల్లి రంజిత్, ఎండి అలీ, గోవిందు క్రాంతి, కొయ్యడ శ్రీనివాస్, పరకాల కూరగాయల మార్కెట్ అధ్యక్షులు ఏకు కేత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, మండల ప్రాథమి పాఠశాల, నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులవారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు, మన ఊరు మనబడి, కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు,

పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికలను రికార్డులను పరిశీలించారు, పాఠశాల ఆవరణంలో ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలన్నారు. నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ షేక్ మహబూబ్ అలీ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దేశ రక్షణలో వీర జవాన్ల త్యాగం మరువలేనిది



### నేరేడుచర్లలో పుల్వామా అమర వీర జవాన్లకు ఘన నివాళి త్యాగాలను స్మరిస్తూ కొవ్వత్తులతో ర్యాలీ

సూర్యాపేట, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): దేశ రక్షణలో అమర జవాన్ల త్యాగం మరువలేనిదని పుల్వామా దాడి ఘటనలో అమరులైన వీర జవానులను అదేవిధంగా యావత్ భారత అమర జవానుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ నేరేడుచర్ల ఆర్మీ అభిమానులు వారి గుర్తుగా కొవ్వొత్తులను వెలిగించి వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్మీ సోదరులు తమ కన్న తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను, కన్న పిల్లలను వదిలి దేశ రక్షణ కొరకు, మన రక్షణ కొరకు మంచు కొండల్లో లోయల్లో అడవుల్లో క్రూర మృగాల మధ్య ఎండకు వానకు చలికి ఇబ్బంది పడుతున్నా, ప్రాణాలు పోతున్నా లెక్కచేయకుండా శత్రువులతో పోరాడుతున్నందుకు వారికి మనం ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామని అదేవిధంగా వారిని ఎప్పుడూ స్మరించుకుంటూ ఉండాలని వారి లక్ష్యసాధనలో మనం కూడా దేశ సేవలో ముందడుగు వేయాలని దేశ రక్షణకు మనకు మనం కూడా పాటుపడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాతరం యూత్ అధ్యక్షుడు జింకల భాస్కర్, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్, సరికొప్పుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కొనతం లచ్చిరెడ్డి, కొనతం నాగిరెడ్డి, సంకల మధ్య సత్యనారాయణ రెడ్డి తాళ్ల నరేందర్ రెడ్డి నరినాయక్, ఉరిమిళ్ళ రామ్మూర్తి, అంబటి నాగేశ్వరరావు నాగిరెడ్డి, కొనతం కిరణ్, మిడిసినమెట్ల సతీష్, నాగయ్య, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గట్టమ్మ తల్లి'ని దర్శించుకున్న "వాడ బలిజ" సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్



ములుగు, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు జిల్లా కేంద్రానికి విచ్చేసిన వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్ కి ఘనంగా స్వాగతం పలికి జిల్లా కేంద్రంలోని గట్టమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేయించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జీ అచ్చునూరి కిషన్. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్ మాట్లాడుతూ స్వాగతం పలికినా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కిషన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీ రాజ్యాధికార ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, అలాగే రాష్ట్రంలో 2 లక్షల పై చిలుకు ఉన్నా వాడ బలిజ మా జనాభాను ప్రభుత్వం గుర్తించి మాకు న్యాయం చేయాలని కోరారు. రానున్న బీసీ ఉద్యమంలో వాడ బలిజ కులస్తులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మంగపేట, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు, మంగపేట మండలంలోని నరసింహాసగర్ గ్రామంలోని సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నల వెంకన్న పెద్ద కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు,బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహారావ్, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వేంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,మైనార్టీ సెల్ మండల అద్యక్షులు టివి హిదాయతుల్ల, మండల ప్రచార కార్యదర్శి ఏర్రంగారి సురేష్, నర్సింహా సాగర్,మంగపేట గ్రామల అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, ఎండి సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు, గంగినేని శేషగిరి,ఊకే లక్మయ్య,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బోడ సతీష్, మండల సీనియర్ నాయకులు కొమరం బాలయ్య,సీనియర్ నాయకులు దోమల నరేందర్, రాజు, పురోడుపల్లి గ్రామ యూత్ నాయకులు ఎండి అజ్మత్, సీనియర్ నాయకులు బోడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల తర్వాత పునఃప్రారంభమైన ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు



మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు పనులు ఐదేళ్ల సుధీర్ఘ విరామానంతరం తిరిగి ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో టన్నెల్ బోరింగ్ మిషన్ మరమ్మతులకు గురవ్వడం. నిధుల కేటాయింపులు లేకపోవడంతో సొరంగం ప్రాజెక్టు పనులు 2019 డిసెంబర్ నుంచి మూలపడ్డాయి. మొత్తం ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి 44కిలో మీటర్లు త్రవ్వాల్సి ఉండగా 9.559కిలో మీటర్ల త్రవ్వకం పనులు పెండింగ్ లో పడ్డాయి. అయితే జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల చొరవతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి 4,637కోట్ల విడుదలకు నిర్ణయించారు. తొలి విడతగా గ్రీన్ చానెల్ కింద 2200కోట్లు విడుదల చేశారు. టీబీఎం మిషన్ మరమ్మతులు జరిపించగా ఇన్ లెట్ సొరంగంలో టీబీఎం మిషన్ తో త్రవ్వకం పనులను తిరిగి ప్రారంభించారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తే నల్లగొండ జిల్లా రైతుల ఆశలను, ఆశయాలను, దాహార్తిని తీర్చేందుకు సొరంగం దారుల్లో కృష్ణమ్మ పరుగులెత్తి రానుందన్న నమ్మం వ్యక్తమవుతోంది. ప్రాజెక్టు పనులు త్వరగా చేపట్టడం కోసం గత ఏడాది అమెరికా పర్యటనలో కోమటిరెడ్డి వెంకట రెడ్డిప్రాజెక్ట్ సొరంగం పనులను పూర్తి చేయదానికి ఎక్స్కవేటర్ యంత్రాలను పొందడానికి ఒహియోలోని రాబిన్స్ టన్నెల్ బోరింగ్ మిషన్ కంపెనీ అధ్యక్షుడు, సీఈవో లోక్ హెూమ్‌ను కలిసి టీబీఎం మరమ్మతు పరికరాలు త్వరగా వచ్చేందుకు ప్రయత్నించారు. సొరంగం ప్రాజెక్టు పనులు మంత్రులు ఉత్తమ్, వెంకట్ రెడ్డిలు చెప్పినట్లుగా రెండేళ్లలో పూర్తి చేస్తే జిల్లాలో 3.41లక్షల ఎకరాలకు సాగునీరు, 200గ్రామాలకు తాగునీరు అందనుంది.

### ఆగుతూ..సాగుతూ

2005లో శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రాజెక్టుకు ఆనాటి వైఎస్సార్ ప్రభుత్వం 2,200కోట్లతో పరిపాలన అనుమతులు జారీ చేసింది. రూ.1925కోట్లతో 60నెలల్లో పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ పనులు పొందింది. శ్రీశైలం జలాశయం నుంచి నల్లగొండ జిల్లాకు 30టీఎంసీల కృష్ణ జలాలను తరలించాలన్నది లక్ష్యం. టన్నెల్ బోరింగ్ మిషన్ తో సొరంగం త్రవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు, వరద సమస్యలతో పనులు ఆగుతు సాగుతున్నాయి. ఇప్పటికే 6సార్లు ప్రభుత్వం పనుల గడువు పొడిగించింది. తాజా గడువు కూడా జూన్ 2026వరకు ఉంది. 2017లో ఈ ప్రాజెక్టు అంచనాలను రూ.3,152.72కోట్లకు పెంచారు. తాజాగా మరోసారి 4,637కోట్లకు పెంచారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటిదాకా రూ.2646కోట్లు ఖర్చు చేశ్నా. ఉదయ సముద్రం ప్రాజెక్టు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగం.

## ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చాం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ అంటే షార్ట్ కట్‌లో 'టీజీ' అని మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ గుండెల మీద రాసుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అంటే టీజీ కాకుండా టీఎస్‌గా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులకు గుర్తుగా టీఎస్‌ను కాస్తా టీజీగా మార్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అంటే టీజీ అని ఉద్యమంలో ప్రజలు గుండెల మీద రాసుకున్నారు. కానీ తెలంగాణ వచ్చాక దాన్ని టీఎస్‌గా మార్చారు. నాకు అవకాశం రావడంతో టీఎస్‌ను ప్రజలు కోరుకున్న విధంగా టీజీగా మార్పించాను. టీఎస్‌ను టీజీగా మార్చాలని అనుకున్నప్పుడు దేవేందర్ గౌడే గుర్తొచ్చారు. ఉద్యమంలో టీజీని గోడలపైనే కాదు గుండెల మీద రాసుకున్న వ్యక్తి దేవేందర్ గౌడ్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జలవిహార్‌లో దేవేందర్ గౌడ్ రాసిన విజయ తెలంగాణ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజయ తెలంగాణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంపై చర్చ లోతుగా జరగాలి. ఉద్యమ చరిత్రపై సమగ్రమైన పుస్తకాలు రావాలి. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధనలో కేవలం ఒక్క కుటుంబమే పాల్గొన్నట్లు చరిత్ర వక్రీకరించారు. కానీ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నాయి. ప్రత్యేక రాష్ట్రం కోసం మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. రాజకీయ జీవితాన్ని ఫణంగా పెట్టి దేవేందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు దేవేందర్ గౌడ్ ఉద్యమం చేపట్టారు. ఆయన పాదయాత్ర వల్లే ఆనాడు ప్రభుత్వం ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు చేపట్టింది. ఉద్యమ సమయంలో ప్రజలంతా టీజీ అని బండ్లు, బోర్డులు, గుండెల మీద రాసుకున్నారు. ప్రజలు కోరుకున్న విధంగానే ఇప్పుడు టీఎస్‌ను టీజీగా మార్చాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన జయజయహే తెలంగాణ పదేళ్లు నివురుగప్పిన నిప్పులా ఉందని మేం అధికారంలోకి రాగానే జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చామని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి.

# మహా శివరాత్రికి ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఏర్పాట్లపై సంబంధిత శాఖల ఆధికారులతో కలెక్టర్ సమీక్షా



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో ఆలయాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈనెల 26 వ తేది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్ల పై శు క్రవారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్ లోని ఆలయాల్లో దేవాదాయ శాఖ ద్వారా కాశీ విశ్వేశ్వరస్వామి, స్వయంభూ దేవాలయం, ఆకారపు బొమ్మలగుడి, దుర్గేశ్వరాలయం, భోగేశ్వసరాలయం తదితర ఆలయాల్లో ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హెూమం, ప్రవచనాలతో పాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతంలో గల అప్రోచ్ రోడ్లు సరిగా ఉన్నాయో లేదో క్షేత్ర స్థాయి లో పరిశీలించి మరమత్తులు చేపట్టాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు , అగ్నిమాపక నిరోధకాలు, తగినంత బందోబస్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సునీత, ఈఓ రత్నాకర్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్,శ్రీనివాస్ ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ, పోలీసు ఎస్ ఐ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో ప్రాక్టికల్స్ దందాను అరికట్టాలి

### ఆరేగంటి నాగరాజు గౌడ్ బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



హనుమకొండ కేయూ, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ దక్షిణ తెలంగాణలో కాళోజీ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఉన్నటువంటి వైద్య కళాశాలలో ప్రాక్టికల్స్ పరీక్షల పేరిట ఒక్కో పీజీ విద్యార్థి నుంచి ఏకంగా లక్ష నుంచి రెండు లక్షల రూపాయల చొప్పున వసూలు చేస్తా ఉన్నారని మండిపడ్డారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ప్రాక్టికల్స్ పేరిట అక్రమ దందాలకు పాల్పడుతున్నటువంటి కళాశాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ కళాశాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు ప్రాక్టికల్స్ లలో 90 నుంచి 95% మార్కులు వేస్తామని చెప్పి విద్యార్థులను మభ్యపెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు దన్నుకుంటున్నటువంటి కళాశాల పైన కళాశాలల యజమాన్యాల పైన అదేవిధంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రొఫెసర్లు ప్రైవేట్ కళాశాలకు ఎగ్జామినల్గా వెళ్లేందుకు యూనివర్సిటీలలో భారీగా పైరవీలు చేసుకొని లక్షల రూపాయలు దన్నుకుంటా ఉన్నారని విద్యార్థులకు అధిక మార్కులు వేస్తామని చెప్పి నెట్ పరీక్షలో నుంచి ర్యాంకులను సొంతం చేసుకుని అవకాశాలు ఉంటాయని నీట్ లో ఇద్దరికీ సమాన మార్కులు వచ్చినప్పుడు వారు డిగ్రీ లేదా పీజీ లో సాధించిన మార్కులను బట్టి మెరుగైన ర్యాంకులు ఇచ్చే విధానం ఉ ంటుందని చెప్పి విద్యార్థులను మభ్యపెట్టి డబ్బులు దన్నుకుంటారన్నారు దీనివల్ల నిజాయితీగా చదివినటువంటి విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు ఎంబిబిఎస్ అర్హతతో ప్రభుత్వ వైద్యులను నియమించేటప్పుడు కూడా అక్రమంగా అధిక మార్కులు సాధించిన వారే లబ్ధి పొందే అవకాశం ఉందని వెంటనే కాలోజీ ఆరోగ్య వర్సిటీ వైస్ ఛాన్సర్ ఈ కళాశాల పైన చర్యలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి లంచాలకు పాల్పడుతున్నటువంటి వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకొని ఆ కళాశాలను సీజ్ చేయాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ఉ పాధ్యక్షులు తరుణ్, రాఘవేందర్, కోశాధికారి రవితేజ, సోషల్ మీడియా ఇంచార్జ్ నితిన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

### గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలో జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు.. టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు.. పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా.. మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి.. మెనూ ఎలా ఉంది?అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉ పాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులను వినియోగించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య





హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు సత్వరమే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపిక చేసిన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం నిధుల వినియోగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఏ ఈ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఎంపీడీవోలు, ఎంఈఓ, ఏఈలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా ఒక గంటపాటు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థికి అల్పాహారాన్ని ( స్నాక్స్ ) అందించాలని, విద్యాశాఖ రూపొందించిన అభ్యాస దీపికలను తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ప్రతి పాఠశాల కూడా వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల జిపిఏ పెరుగుదలకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 19 ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎంశ్రీ )పాఠశాలల్లో వాటికి కేటాయించిన నిధులను సకాలంలో వినియోగించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వివిధ స్ఫూర్తిదాయకమైన, విజ్ఞాన, కథల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి పాఠశాలలో మ్యూజికల్ బ్యాండ్ ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పాఠశాలల్లో క్రీడోత్సవం, వార్షికోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ పాఠశాలల్లోని విద్యార్థులను విజ్ఞాన యాత్రలో భాగంగా చారిత్రక ప్రదేశాలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు దర్శించేలా కార్యక్రమం చేపట్టాలన్నారు. పాఠశాలల్లో స్కూల్ లీడర్, క్లాస్ లీడర్, తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బ్యాడ్జులను అందించాలన్నారు. జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులను తెలంగాణ దర్శినిలో భాగంగా చారిత్రక ప్రదేశాలను దర్శించేలా చేయాలన్నారు. విద్యార్థులు తయారుచేసిన సృజనాత్మక కృత్యాలను పాఠశాలలో ప్రదర్శించే విధంగా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల్లో గ్రీన్ ఫండ్ కింద కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులలో మిగిలిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సమగ్ర శిక్ష గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిసిడిఓ సునీత, ప్రణాళిక అధికారి బోయినపల్లి మహేష్, సహాయ గణాంక సమన్వయకులు రఘు చందర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన సర్వే

### టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ నమోదు ద్వారా పాల్గొనవచ్చు




జనగామ జిల్లా, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో తొలిసారి చేపట్టిన కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే నిర్వహణ ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 28 వరకు సర్వేను నిర్వహిస్తామని, ఇందుకు గాను టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ నమోదు ద్వారా ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సర్వేకు సహకరించాలని, పూర్తివివరాలను ఇవ్వాలని కోరారు.

# ఐపీఎల్ ఫ్రీ బంద్..

## మ్యాచ్ చూడాలంటే సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందే!

రిలయన్స్‌కు చెందిన జియో సినిమా, డిస్నీ హాట్‌స్టార్‌ను ఒకే వేదిక పైకి తీసుకొచ్చాయి. దీంతో జియో హాట్‌స్టార్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇకపై జియో సినిమా, డిస్నీ హాట్‌స్టార్‌లోని కంటెంట్ అంతా ఒకేచోట వీక్షించొచ్చు. ఈ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్ రూ.149 నుంచే ప్రారంభమవుతాయి. ఆ వివరాలు ఇవే.. మొబైల్ ప్లాన్ (యాడ్- సపోర్టెడ్ ప్లాన్) ప్రారంభ ధర రూ.149. దీని వ్యాలిడిటీ 3 నెలలు. ఇక ఏడాది వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.499గా కంపెనీ నిర్ణయించింది. ఈ ప్లాన్ల ద్వారా కేవలం ఒక మొబైల్‌లో మాత్రమే కంటెంట్ చూసే సదుపాయం ఉంటుంది. రెండు డివైజ్‌లకు సపోర్ట్ చేసేలా రెండు సూపర్ ప్లాన్లను (యాడ్- సపోర్టెడ్ ప్లాన్) జియోహాట్‌స్టార్ తీసుకొచ్చింది. మూడు నెలల వ్యాలిడిటీతో అందుబాటులోకి తెచ్చిన ప్లాన్ ధర రూ.299. ఇక ఏడాది వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.899. ప్రకటనలు లేకుండా కంటెంట్ వీక్షించాలనుకొనేవారి కోసం జియోహాట్‌స్టార్ రెండు ప్రీమియం ప్లాన్లను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ నెలకు రూ.299తో ప్రారంభమవుతుంది. మూడు నెలల ప్రీమియం ప్లాన్ ధర రూ.499. ఏడాది వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.1499. ఈ ప్రీమియం ప్లాన్లతో నాలుగు డివైజ్‌లలో కంటెంట్‌ను వీక్షించొచ్చు.




ఇప్పటి వరకు ఐపీఎల్ మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించిన అభిమానులకు ఆ అవకాశం పూర్తిగా లేనట్లే. హాట్‌స్టార్ ం జియో కలిసి జియోహాట్‌స్టార్ పేరిట విలీనం నేపథ్యంలో ఐపీఎల్ మ్యాచ్‌లను ఉచితంగా చూడటం సాధ్యం కాదు. అందుకోసం కనీస ప్లాన్ రూ. 149తో సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది.

### ఒకటే యాప్

జియో సినిమా, డిస్నీ హాట్‌స్టార్ కలిపి జియో హాట్‌స్టార్‌గా అవతరించింది. ప్రస్తుతం హాట్‌స్టార్ యాప్‌ను వినియోగిస్తుంటే.. యాప్ అప్‌డేట్ తర్వాత అది జియో హాట్‌స్టార్‌గా మారుతుంది. అలాగే, జియో సినిమా యాప్‌నకు వెళితే అక్కడి నుంచి జియో హాట్‌స్టార్ యాప్‌కు రీడైరెక్ట్ అవుతుంది. ఒకవేళ ఇప్పటికే హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకుని ఉంటే రాబోయే 3 నెలల పాటు వారికి పాత రేట్లే కొనసాగుతాయి. ఒకవేళ జియో సినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ తీసుకుని ఉంటే వారు ఆటోమేటిక్‌గా జియోహాట్‌స్టార్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌కు మారుతారు.






## మీరేం చేస్తే.. మేమూ అదే

### భారత్‌పై టారిఫ్‌ల విషయంలో తగ్గేదే లేదన్న ట్రంప్..!

అక్క అక్కే.. లెక్క లెక్కే అన్నటుంది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరి. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా నేడు శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. "ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ (ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం). భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము" అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. "మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, "నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్" అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

## వచ్చే వారమే ఐఫోన్ ఎస్ఈ 4..

### ధ్రువీకరించిన టిమ్ కుక్!



ఐఫోన్ ఎస్ఈ సిరీస్‌లో నాలుగోతరం మొబైల్ కోసం టెక్ ప్రియులు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. రెగ్యులర్ మోడళ్ల కంటే అందుబాటులో ధర ఉండడమే దీనికి కారణం. అయితే త్వరలోనే యాపిల్ నుంచి కొత్త ప్రొడెక్ట్ మార్కెట్లోకి లాంచ్ అవ్వడానికి సిద్ధమవుతోంది. ఈవిషయాన్ని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ 'ఎక్స్' వేదికగా స్వయంగా వెల్లడించారు. ఫిబ్రవరి 19న యాపిల్ నుంచి ఎస్4 మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు టిమ్ కుక్ తెలిపారు. వెండి వర్ణంలో మెరిసిపోతున్న యాపిల్ లోగోను షేర్ చేశారు. ఏ ప్రోడక్ట్‌ను తీసుకురానున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించనప్పటికీ.. యాపిల్ తన నాలుగోతరం ఎస్ఈ మోడల్‌ను తీసుకురానున్నట్లు మార్కెట్లో చాలాకాలంగా రూమర్స్ ఉన్నాయి. 'మా ఫ్యామిలీలోకి మరో కొత్త మెంబర్ రాబోతున్నారు' అని ఆయన పేర్కొనడం బట్టి ఎస్4 అయి ఉంటుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. యాపిల్ ఐఫోన్లలో ఎస్ఈ సిరీస్‌లకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. 2022లో చివరగా యాపిల్ తన ఎస్ఈ మొబైల్‌ను తీసుకొచ్చింది. దాదాపు మూడేళ్ల తర్వాత ఎస్ఈ సిరీస్‌లో కొత్త ఫోన్ వస్తుండడం విశేషం. ఐఫోన్14 తరహాలోనే హోమ్ బటన్, టచ్ ఐడీ లేకుండా.. ఫేస్ ఐడీ ఫీచర్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. యాపిల్ ఇంటెలిజెన్స్, యూఎస్‌బీ టైప్- సి పోర్ట్, ఏ18 చిప్‌సెట్‌తో వచ్చే అవకాశం ఉంది. బేస్ వేరియంట్ ధర రూ.43,900గా ఉండే అవకాశం ఉంది.



## టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌కు బ్రిటన్ నైట్‌హుడ్ పురస్కారం

లండన్: టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌కు అరుదైన గౌరవం లభించింది. బ్రిటన్ ప్రభుత్వం ఆయనకు గౌరవ నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది. యూకే- భారత్ వ్యాపార బంధానికి ఆయన చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వెల్లడించింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన విదేశీ పౌరులను ఈ పురస్కారంతో గౌరవిస్తుంటారు. నైట్‌హుడ్ పురస్కారం లభించడంపై చంద్రశేఖరన్ స్పందించారు. ప్రతిష్టాత్మక పురస్కారం లభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. కింగ్ ఛార్లెస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ, కన్జూమర్, ఆతిథ్యం, ఉక్కు, రసాయనాలు, ఆటోమోటివ్ వంటి రంగాల్లో యూకేతో పటిష్ఠమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నామని, జాగ్వార్ ల్యాండ్ రోవర్, టెట్లీ లాంటి ఐకానిక్ బ్రిటిష్ బ్రాండ్లు నిర్వహిస్తుండడం కూడా టాటా గ్రూపునకు గర్వకారణమని పేర్కొన్నారు. యూకేలో తమ సంస్థల్లో 70 వేల మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని చంద్రశేఖరన్ చెప్పారు.

## ఎఫ్‌డీ రేట్లను సవరించిన డీసీబీ బ్యాంక్


ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు, డీసీబీ బ్యాంక్.. ఎంపిక చేసిన కొన్ని కాలవ్యవధుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 65 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత వారం రెపో రేటును 6.50% నుంచి 6.25%కు తగ్గించడంతో డీసీబీ బ్యాంకు తన ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను సవరించింది. సవరణ తర్వాత బ్యాంకు.. కనిష్ఠ వడ్డీ రేటును 7-45 రోజుల డిపాజిట్‌పై (3.75%), గరిష్ఠంగా వడ్డీ రేటును 19-20 నెలల ఎఫ్‌డీపై (8.05%) పొందొచ్చు. 12 నెలల 10 రోజుల ఎఫ్‌డీపై 7.75% వడ్డీను అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు అన్ని కాలవ్యవధుల డిపాజిట్లపై 0.50% అదనపు వడ్డీని పొందుతారు. సవరించిన వడ్డీ రేట్లు 2025, ఫిబ్రవరి 14 నుంచి అమల్లోకి వస్తాయి. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లపై ఈ వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## టారిఫ్ భయాలు.. కొనసాగిన నష్టాలు..

# 23 వేల దిగువకు నిఫ్టీ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తాననే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ సైతం 22,774.85 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రెండు బెంచ్ మార్క్ సూచీలు కోలుకున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. సెన్సెక్స్ ఉదయం 76,388.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,138.97 ) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,439.64 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 199 పాయింట్ల నష్టంతో 75,939.21 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలపడి 86.84 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మరింత పెరిగి 2960 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. 3 వేల డాలర్ల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది.

### కారణాలు ఇవే..




- భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి.
- అటు విదేశీ సంస్థాగత మదుపర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.
- ప్రధాన కంపెనీలు సైతం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించకలేకపోవడం మార్కెట్ల నష్టాలకు మరో కారణంగా నిపుణులు భావిస్తున్నారు.

## వాట్సప్‌లో నచ్చినట్టుగా చాట్ థీమ్..

# రంగులతో చాట్ బబుల్

తక్షణ సందేశం పంపాలన్నా, ఫొటోలు పంచుకోవాలన్నా వెంటనే గుర్తుకు వచ్చే మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు, అప్‌డేట్లను యూజర్లకు పరిచయం చేస్తుంటుందీ యాప్. నచ్చినట్టుగా చాట్ థీమ్, రంగులతో చాట్ బబుల్‌ను మార్చుకొనే కొత్త సదుపాయాన్ని తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చింది. కొత్త ఫీచర్ సాయంతో యూజర్లు అనేక రకాల థీమ్‌లను తమ చాట్‌కు జోడించొచ్చు. ఇందులో 30 రకాల వాల్‌పేపర్ ఆప్షన్లు ఉన్నాయి. కావాలంటే మీ కెమెరాతో బంధించిన ఫొటోలనూ చాట్ థీమ్‌గా పెట్టుకోవచ్చు. అంతే కాదండోయ్ చాట్ బబుల్‌ని కూడా రంగుల్లో మార్చుకోవచ్చు. సాధారణంగా వాట్సప్‌లో మనం పెట్టే మెసేజ్‌లు ఆకుపచ్చ రంగుల్లో.. మనకు పంపే మెసేజ్‌లు తెలుపు రంగులో కనిపిస్తాయి. వీటిని కూడా మార్చుకోవచ్చు. అంటే ఇకపై వాట్సప్‌ని మీకు నచ్చిన రంగులతో నింపొచ్చన్నమాట. యూజర్ల అనుభవాన్ని మెరుగపరిచి, చాటింగ్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఈ సదుపాయాన్ని తీసుకొచ్చింది. నచ్చితే అన్ని చాట్‌లకు ఒకే థీమ్ పెట్టుకోవచ్చు. లేదంటే నచ్చిన వ్యక్తుల చాట్‌లకు మాత్రమే థీమ్‌ను ఎంచుకోవచ్చు. అయితే ఈ థీమ్ మీకు మాత్రమే కనిపిస్తుందనే విషయం గుర్తుంచుకోండి. వాట్సప్ ఛానల్ నిర్వహిస్తున్నవారు కూడా ఈ ఫీచర్‌ని వినియోగించుకోవచ్చు. Settings>Chats>Default chat theme ని ఎంచుకొని ఈ థీమ్‌ని ఛేంజ్ చేయొచ్చు. ఇప్పటికే వాట్సప్ యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. యాప్‌ని అప్‌డేట్ చేసుకొని మీరు కూడా దీనిని ట్రై చేయండి.



## ఛాంపియన్స్ ట్రోఫీ ముంగిట

# రెట్టించిన ఉత్సాహంతో భారత్

ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌ల్లో ఘనవిజయాలు సాధించడమే కాక.. జట్టులో సమస్యలన్నీ పరిష్కరించుకొని రెట్టించిన ఉత్సాహంతో ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమైంది భారత జట్టు. పుష్కరకాలం పాటు సొంతగడ్డపై టెస్టుల్లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది టీమ్ ఇండియా. 2012–13 సీజన్లో ఇంగ్లండ్ చేతిలో టెస్టు సిరీస్ ఓడాక.. భారత్‌కు సొంతగడ్డపై సిరీస్ ఓటమన్నదే లేదు. కానీ గత ఏడాది చివర్లో భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్.. టీమ్ ఇండియాకు షాక్‌ల మీద షాక్‌లు ఇచ్చింది. మూడు టెస్టుల్లోనూ భారత్‌ను ఓడించి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. మహామహా జట్లను మట్టికరిపించిన భారత్‌కు సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఇలాంటి పరాభవం ఎదురవుతుందని ఎవరూ ఊహించలేదు. ఇదే పెద్ద దెబ్బ అంటే.. తర్వాత ఆస్ట్రేలియాలో సైతం ఓటమి తప్పలేదు. తొలి టెస్టులో ఘనవిజయంతో సిరీస్‌ను ఘనంగా ఆరంభించిన భారత్.. తర్వాత నాలుగు టెస్టుల్లో మూడు ఓడి సిరీస్‌ను చేజార్చుకుంది. వరుసగా ఆస్ట్రేలియాలో రెండు సిరీస్‌లు సాధించిన భారత్.. ఈసారి మాత్రం బోర్డర్–గావస్కర్ ట్రోఫీని ప్రత్యర్థికి అప్పగించక తప్పలేదు. ఈ ఓటమితో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో చోటు కూడా గల్లంతయింది. వరుసగా రెండుసార్లు ఫైనల్ చేరిన భారత్.. ఈసారి మాత్రం లీగ్ దశలోనే నిష్క్రమించింది. వరుసగా రెండు సిరీస్‌ల్లోనూ రాణించకపోవడంతో కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిల మీద తీవ్ర విమర్శలు తప్పలేదు. వాళ్లిక రిటైరైతే మేలనే వ్యాఖ్యానాలు వినిపించాయి. ఆస్ట్రేలియా పర్యటనలోనే రోహిత్ రిటైర్మెంట్ గురించి జోరుగా ప్రచారం జరిగింది. కానీ అతను ఒత్తిడికి తలొగ్గలేదు. టీమ్ ఇండియా మీద అభిమానుల్లో అంచనాలు తగ్గిపోయిన స్థితిలో సొంతగడ్డపై ఇంగ్లండ్ లాంటి బలమైన జట్టుతో టీ20 సిరీస్ మొదలైంది. అందులో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీ20 జట్టు అదరగొట్టింది. 4–1తో సిరీస్ సాధించింది. ఈ సిరీస్‌తోనే సీనియర్ ఫాస్ట్




బౌలర్ మహ్మద్ షమీ పునరాగమనం చేశాడు. ఫిట్‌నెస్, ఫామ్ చాటుకున్నాడు. బ్యాటర్లు, బౌలర్లు నిలకడగా రాణించారు. ఇక వన్డే సిరీస్‌లో ఇంకా ఉత్తమ ప్రదర్శన చేసింది రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు. జట్టులో స్థానం ప్రశ్నార్థకమైన స్థితిలో శ్రేయస్ అయ్యర్ అదరగొట్టాడు. శుభ్‌మన్ గిల్ మళ్లీ ఫామ్ అందుకున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ ఏడాదికి పైగా విరామం తర్వాత వన్డేల్లో శతకం సాధించాడు. చివరి వన్డేలో కోహ్లి సైతం అర్ధశతకంతో లయ అందుకున్నాడు. కేఎల్ రాహుల్ సైతం చివరి వన్డేలో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇక బౌలింగ్‌లో అయితే భారత్‌కు ఢోకా లేదు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీతో పాటు యువ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా ఆకట్టుకున్నారు. స్పిన్నర్లు జడేజా, అక్షర్ పటేల్ నిలకడగా రాణించారు. వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్ సైతం తమకు దక్కిన అవకాశాలను ఉపయోగించుకున్నారు. ప్రధానంగా రోహిత్, కోహ్లి జోరందుకోవడం భారత్‌కు అతిపెద్ద సానుకూలాంశం. ఇంగ్లండ్ లాంటి మేటి జట్టుపై వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో అడుగుపెట్టడం భారత్ ఆత్మవిశ్వాసాన్ని ఎంతో పెంచుతుందనడంలో సందేహం లేదు.



## ఛాంపియన్స్ ట్రోఫీ 2025..

# విజేతకు బంపర్ ప్రైజ్‌మనీ

పాకిస్థాన్ ఆతిథ్యాన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ఎనిమిది టీమ్‌లు తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. టీమ్‌ఇండియా ఆడే మ్యాచులు దుబాయ్ వేదికగానే జరుగుతాయి. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రైజ్‌మనీకి సంబంధించి వివరాలను ఐసీసీ ప్రకటించింది. చివరిసారిగా 2017లో ఈ టోర్నీ జరిగిన సంగతి తెలిసిందే. అప్పటితో పోలిస్తే దాదాపు 53 శాతం ప్రైజ్‌మనీని పెంచడం గమనార్హం. దాదాపు రూ.60 కోట్ల ప్రైజ్‌మనీని టీమ్‌లకు పంచనుంది. చివరి ప్లేస్‌లో నిలిచిన జట్టుకూ రూ.1.22 కోట్లు దక్కనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కో మ్యాచ్‌కు రూ.29 లక్షలు అదనంగా ఇవ్వనుంది.

**వివరాలు ఇలా..**

**విజేత ప్రైజ్‌మనీ: రూ. 20.8 కోట్లు**
**రన్నరప్ ప్రైజ్‌మనీ: రూ. 10.4 కోట్లు**
**సెమీ ఫైనలిస్టులు: రూ. 5.2 కోట్లు (ఒక్కొక్క జట్టుకు)**
**ఐదో స్థానం, ఆరో స్థానం: రూ.3 కోట్లు**
**ఏడు, ఎనిమిదో స్థానాలు: రూ.1.2 కోట్లు**
**ప్రతి మ్యాచ్‌కు ప్రైజ్‌మనీ: రూ.29 లక్షలు**



### గత ట్రోఫీలో ఎవరికెంతంటే?

ఎనిమిదేళ్ల కిందట 2017లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. ఫైనల్‌లో భారత్‌పై గెలిచిన పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఆ జట్టుకు అప్పుడు రూ. 14.18 కోట్లను ప్రైజ్‌మనీగా ఐసీసీ ఇచ్చింది. రన్నరప్‌గా నిలిచిన భారత్‌కు రూ.7 కోట్లు దక్కాయి. సెమీస్‌కు చేరిన ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌కు ఒక్కొక్క టీమ్‌కు రూ.3 కోట్లు, ఐదు–ఆరు స్థానాల్లోని ఆసీస్, దక్షిణాఫ్రికాకు చెరో రూ.58 లక్షలు, ఆఖరి రెండు ప్లేస్‌ల్లోని శ్రీలంక, న్యూజిలాండ్‌కు రూ.39 లక్షలు అందాయి.



## వన్డేల్లో రికార్డు..

### విరాట్ కంటే వేగంగా సాధించిన బాబర్

పాకిస్థాన్ స్టార్ ఆటగాడు బాబర్ అజామ్ ఓ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ముక్కోణపు సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో పాకిస్థాన్ తలపడుతోంది. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ 29 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో వన్డేల్లో 6వేలకుపైగా పరుగులు పూర్తి చేసుకున్నాడు. అత్యంత వేగంగా ఈ మార్క్‌ను అందుకొన్న దక్షిణాఫ్రికా ఆటగాడు హషీమ్ ఆమ్లాతో కలిసి బాబర్ సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. వీరిద్దరూ 123 ఇన్నింగ్స్‌ల్లో ఆరు వేల పరుగులు చేశారు. విరాట్ కోహ్లి (136 ఇన్నింగ్స్‌లు), కేన్ విలియమ్సన్ (139), డేవిడ్ వార్నర్ (139) ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు. విరాట్ 2014లోనే హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనతను సాధించాడు. అత్యంత వేగంగా వన్డేల్లో 5 వేల పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచిన బాబర్ అజామ్.. ఆ తర్వాత మాత్రం ఫామ్‌ను కోల్పోయాడు. అప్పటికి 97 ఇన్నింగ్స్‌ల్లోనే ఐదు వేల పరుగుల మైలురాయిని అందుకొన్నాడు. మరో వెయ్యి పరుగులు చేయడానికి మాత్రం 26 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. గత ఏడు ఇన్నింగ్స్‌ల్లో కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు.



## శ్రేయస్‌ను తప్పించాలని అనుకోలేదు

టీమ్‌ఇండియా వన్డే జట్టులో శ్రేయస్ అయ్యర్ కీలక సభ్యుడని, అతడిని తప్పించాలని ఎప్పుడూ అనుకోలేదని జట్టు ప్రధాన కోచ్ గౌతం గంభీర్ అన్నాడు. కోహ్లి గాయపడటంతో తనకు ఆడే అవకాశం లభించిందని ఇంగ్లాండ్‌తో తొలి వన్డే అనంతరం శ్రేయస్ అయ్యర్ చెప్పడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో 59 పరుగులు చేసిన శ్రేయస్.. తర్వాతి రెండు వన్డేల్లో వరుసగా 44, 78 పరుగులు చేసి టీమ్‌ఇండియా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడంలో కీలకపాత్ర పోషించాడు. "సిరీస్‌లో ఏ ఒక్క మ్యాచ్‌లో అయ్యర్‌ను తప్పించాలని అనుకోలేదు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో రాణించిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇవ్వాలని భావించాం. కేవలం ఒక్క ఇన్నింగ్స్‌తో జైస్వాల్‌పై ఒక అభిప్రాయానికి రాలేం. కానీ అతడికంటే శ్రేయస్ ముఖ్యమైన ఆటగాడని మాకు తెలుసు. అతడిని తప్పించాలని అనుకోలేదు" అని గంభీర్ వివరించాడు.

## వారి నుంచి ప్రశంసలు.. విమర్శలూ ఎక్కువే : స్మృతి మంధాన




మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌కు వేళైంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలోకి దిగనుంది. తొలి మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. ఐపీఎల్‌లో ఆర్సీబీ ఇప్పటి వరకూ టైటిల్ సాధించలేదు. కానీ, డబ్ల్యూపీఎల్ టైటిల్‌ను గతేడాది ఆ మహిళా జట్టు అందించడంతో ఫ్రాంచైజీ ఫ్యాన్స్ ఆనందానికి అవధుల్లేవు. ఈ క్రమంలో మహిళా జట్టుపై ప్రశంసలు కురిపించిన అభిమానులు.. పురుషుల టీమ్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో తమ ఫ్యాన్ బేస్‌పై ఆర్సీబీ సారథి స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒకరకంగా తమ ప్రదర్శనకు వారి అభిమానమే ఎంతో సాయంగా ఉంటుందని తెలిపింది. "మా చుట్టూ ఏం జరుగుతుందనేది మేం పట్టించుకోం. జట్టుగా నాణ్యమైన క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాం. ఆర్సీబీకి అభిమాన గణం భారీ స్థాయిలో ఉంటుంది. మిగతా టీమ్‌లతో పోలిస్తే మాపై వచ్చే ప్రశంసలు, విమర్శలూ కాస్త ఎక్కువగానే ఉంటాయి. ఇలా ఉండటం వల్ల జట్టంతా కలిసికట్టుగా మైదానంలో పోరాడుతాం. ఎక్కడికెళ్లినా అభిమానులు ఆర్సీబీ అంటూ నినాదాలు చేయడం బాగుంటుంది. దానిని మేం పాజిటివ్‌గానే తీసుకుంటాం" అని మంధాన వ్యాఖ్యానించింది. "డబ్ల్యూపీఎల్ వేలం తర్వాత మా జట్టులో చాలా మంది గాయాలపాలయ్యారు. అందుకే, గత సీజన్‌లో బరిలోకి దిగిన ఫైనల్‌లో కొందరు అందుబాటులో లేరు. మా ఆల్‌రౌండర్ సోఫీ డివైన్ లేకపోవడం మాకు తీవ్రమైన లోటే. గత పదేళ్లుగా అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతంగా రాణించింది. ఆమె తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తాం. ప్లేయర్లకు గాయాలు కావడంపై ఇప్పటికే జట్టులో చర్చించాం. అయినా, మా బ్రాండ్ క్రికెట్‌ను ఆడేందుకు ప్రయత్నిస్తాం" అని కెప్టెన్ స్మృతి స్పష్టం చేసింది.

# బీసీసీఐ 'పది' ఆదేశాలు..

## ఛాంపియన్స్ ట్రోఫీలోనూ కఠినంగానే అమలు!

క్రికెటర్ల విషయంలో బీసీసీఐ ఇప్పటికే కఠినమైన నిబంధనలు రూపొందించింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఘోర పరాభవం ఎదురవడంతో ఆటగాళ్లు, స్టాఫ్ విషయంలో పది సూత్రాలను క్రికెట్ బోర్డు సిద్ధం చేసింది. క్రమశిక్షణతోపాటు జట్టులో సానుకూల వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌తో సిరీసుల్లో కఠినంగా అమలుచేసింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యక్తిగత కార్యదర్శిని జట్టుకు దూరంగా ఉంచింది. టీమ్ ఉన్న హోటల్‌లో ఉండేందుకు అనుమతి ఇవ్వలేదు. ఇదే విధానం ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగానూ అమల్లో ఉంటుందని.. క్రికెటర్లు తమ భాగస్వాములను తీసుకెళ్లడంపైనా ఇప్పటికే స్పష్టత ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. "కోచింగ్ స్టాఫ్‌లోని ఒకరి వ్యక్తిగత కార్యదర్శి తరచూ జట్టు బస చేసే హోటల్‌లోనే కనిపించేవాడు. ఇప్పుడు మాత్రం అతడికి వేరే హోటల్‌లో వసతి కల్పించడం జరిగింది. ఇంగ్లండ్‌తో ప్రతి మ్యాచ్ సమయంలోనూ ఇలానే జరిగింది. ఆస్ట్రేలియా పర్యటనప్పుడే ఆ పీఏ జాతీయ సెలక్టర్లు ఉన్న కారులో ఉండేవారు. ప్రైవేట్‌గా మాట్లాడుకొనేందుకూ వారికి అవకాశం ఉండేది కాదు. అసలు అడిలైడ్ టెస్టు సమయంలో బీసీసీఐ ఆతిథ్య బాక్స్‌లో ఎలా అవకాశం ఇచ్చారనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. అంతేకాకుండా కేవలం ఆటగాళ్లను మాత్రమే అనుమతించే బ్రేక్‌ఫాస్ట్ ప్రదేశంలోకి సదరు పీఏ వచ్చేవాడు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న బీసీసీఐ కఠిన చర్యలకు ఉపక్రమించింది" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లినప్పుడు ఓ క్రికెటర్ 250 కేజీలకుపైగా లగేజీ తీసుకెళ్లినట్లు సమాచారం. బీసీసీఐ ఆ బిల్లును చెల్లించాల్సి వచ్చింది. ఇక కొత్త నిబంధనల ప్రకారం 150 కేజీల వరకే ఆటగాళ్లకు పరిమితి విధించింది.





### ఫ్యామిలీకి నో ఛాన్స్

ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా స్టార్ క్రికెటర్లు తమ కుటుంబసభ్యులను తీసుకెళ్లేందుకు బీసీసీఐ అనుమతించలేదు. టోర్నీ వ్యవధి కేవలం మూడు వారాలే కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతకుముందు వెల్లడించిన పది ఆదేశాల్లో నెల రోజుల పర్యటన ఉంటేనే ఒక వారం కుటుంబ సభ్యులతో ఉండేందుకు వీలుండేది. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభమై.. మార్చి 9న ముగుస్తుంది. దీంతో ఎవరికీ మినహాయింపు ఇవ్వకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఓ సీనియర్ క్రికెటర్ నుంచి వినతి వచ్చినా.. బీసీసీఐ మాత్రం అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది. జట్టు బస చేసే హోటల్‌లో ఉండేందుకు వీల్లేదు. దీంతో సహచర క్రికెటర్లతో కలిసి రూమ్‌ను షేర్ చేసుకోవడం, జట్టు ప్రయాణించే బస్సులోనే అందరూ వెళ్లాలని స్పష్టంగా పేర్కొంది. దీనివల్ల ఆటగాళ్ల మధ్య సంబంధాలు మెరుగ్గా ఉంటాయనేది బీసీసీఐ భావన. అదేవిధంగా వ్యక్తిగత సిబ్బంది విషయంలోనూ ఇలాగే వ్యవహరించనుంది. అయితే, బోర్డు తరఫున ఆటగాళ్ల డైట్ కోసం ప్రత్యేకంగా చెఫ్‌లను కేటాయించాలని ఆలోచనలు చేస్తోంది.

## ఒకరోజు ముందే ఐపీఎల్

# కొత్త సీజన్ స్టార్ట్..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఐసీసీ మెగా టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన కొద్ది రోజుల్లోనే టీ20 లీగ్ అలరించనుంది. తొలుత మార్చి 23 నుంచి ఐపీఎల్ 2025 సీజన్ పోటీలు ప్రారంభమవుతాయని వార్తలు వచ్చాయి. తాజాగా మరో అప్‌డేట్ వచ్చేసింది. మార్చి 22న అంటే ఒక్కరోజు ముందుగానే 18వ ఎడిషన్ ప్రారంభం కానుంది. ఈమేరకు క్రిక్‌బజ్ వర్గాలు పేర్కొన్నాయి. తొలి మ్యాచ్ గతేడాది ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. ఇక గత సీజన్‌లో ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తన తొలి మ్యాచ్‌ను సొంత మైదానం ఉప్పల్ స్టేడియంలో ఆడనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో మార్చి 23న తలపడనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరిగే అవకాశం ఉంది.

### సన్‌రైజర్స్ మ్యాచ్ ఎప్పుడు ఉండొచ్చంటే?

అయితే, ఐపీఎల్ వర్గాల నుంచి మాత్రం అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన వెలువడలేదు. షెడ్యూల్‌కు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మొత్తం మ్యాచ్‌లు 12 మైదానాల్లో జరగనున్నాయి. అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లఖ్‌నవూ, ముల్లాన్‌పూర్, ఢిల్లీ, జైపూర్, కోల్‌కతా, హైదరాబాద్ స్టేడియాలతోపాటు గువాహటి, ధర్మశాల కొన్ని మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రాజస్థాన్ రాయల్స్‌కు గువాహటి రెండో హోం గ్రౌండ్‌గా.. పంజాబ్ కింగ్స్‌కు ధర్మశాల రెండో సొంత మైదానంగా ఉండనున్నాయి.

### ఆ జట్ల కెప్టెన్సీ ఎవరికో?

మొత్తం 10 జట్లు ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తలపడనున్న సంగతి తెలిసిందే. రిటెన్షన్ విధానంతోపాటు ఐపీఎల్ మెగా వేలంలో ఆటగాళ్లను ఫ్రాంచైజీలు తీసుకున్నాయి. దీంతో పది జట్లలో కొన్నింటికి ఇంకా సారథులను అధికారికంగా ప్రకటించలేదు. గురువారమే ఆర్సీబీ కెప్టెన్‌గా రజత్ పటీదార్ నియమితులయ్యాడు. ఇప్పటికే ముంబయికి హార్దిక్, చెన్నైకి రుతురాజ్ గైక్వాడ్, హైదరాబాద్‌కు పాట్ కమిన్స్, గుజరాత్‌కు గిల్, లఖ్‌నవూకు రిషభ్ పంత్, రాజస్థాన్‌కు సంజుశాంసన్, పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ ఉన్నారు. ఇంకా కోల్‌కతా నైట్‌రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథులను నియమించాల్సిఉంది. ఢిల్లీకి కేఎల్ రాహుల్ లేదా అక్షర్ పటేల్‌లో ఒకరికి అవకాశం ఉంది. కేకేఆర్ విషయంలోనే ఇంకా ఓ స్పష్టత రావడం లేదు.



# మరో జన్మంటే..
# నీ హృదయంగా పుడతా

## - నటికి ఆర్థిక నేరగాడు ప్రేమలేఖ





ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు.. జైలు శిక్ష అనుభవిస్తోన్న ఆర్థిక నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్ ప్రేమలేఖ రాశాడు. మరో జన్మంటే ఆమె హృదయంగా పుట్టాలనుందని అన్నాడు. ఆమెకు ప్రైవేట్ జెట్‌ను కానుకగా ఇస్తున్నట్లు తెలిపాడు. "బేబీ.. హ్యాపీ వాలంటైన్స్ డే. ఈ సంవత్సరం మనకు ఎంతో సానుకూలంగా, ప్రత్యేకమైన విషయాలతో ప్రారంభమైంది. జీవితాంతం ప్రేమికుల రోజును మనం సెలబ్రేట్ చేసుకోవడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాం. జాకీ.. నిజంగానే నాకు నువ్వంటే ఎంతో ఇష్టం. ఈ ప్రపంచంలోనే అద్భుతమైన ప్రియురాలివి. పిచ్చివాడిలా నిన్ను ప్రేమిస్తున్నా. వృత్తిపరమైన పనుల రీత్యా నువ్వు వివిధ దేశాలకు ప్రయాణిస్తుంటావు. అందుకే నీకు ఒక ప్రైవేట్ జెట్‌ను కానుకగా ఇస్తున్నా. నీ పేరులోని తొలి అక్షరాలు ఆ జెట్‌పై రాసి ఉంటాయి. అదే విధంగా నీ పుట్టిన రోజు తేదీతో రిజిస్ట్రేషన్ నంబర్ తీసుకున్నా. ఈ జెట్‌లో ఇకపై నీ ప్రయాణాలు సౌకర్యంగా జరుగుతాయి. నాకున్న కోరిక ఒక్కటే. నాకంటూ మరో జన్మ ఉంటే.. నీ హృదయంగా పుట్టాలని ఉంది. ఆవిధంగా నీ గుండె చప్పుడు అవుతా. నీలాంటి అందమైన, అద్భుతమైన మనిషిని ప్రియురాలిగా కలిగి ఉన్నందుకు ఈ భూమ్మీద అదృష్టవంతుడిని నేనే" అని సుఖేశ్ రాసుకొచ్చాడు. సుఖేశ్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బ్యాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అదితి సింగ్‌కు ఫోన్లు చేశాడు. లా సెక్రటరీ అనూప్‌కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకుపైగా వసూలు చేశాడు. ఈ కేసులో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే అతడు జాక్వెలిన్‌తో క్లోజ్‌గా ఉన్న ఫొటోలు బయటకు వచ్చాయి. ఆమె తన ప్రియురాలని పేర్కొన్నాడు. మరోవైపు సుఖేశ్ చంద్రశేఖర్ తన జీవితాన్ని నరకప్రాయం చేశాడని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వాపోయింది. అతడు తన జీవితంతో ఆడుకొని కెరీర్‌ను నాశనం చేశాడని న్యాయస్థానం ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. ఇంత జరిగినా సుఖేశ్ మాత్రం జాక్వెలిన్‌కు జైలులో నుంచే ప్రేమ లేఖలు రాస్తున్నాడు. ప్రతి పండుగకు లేఖ పంపిస్తున్నాడు. క్రిస్మస్ కానుకగా పారిస్‌లో ఒక వైన్ యార్డ్‌నే కానుకగా ఇస్తున్నట్లు తెలిపాడు.

## ఆ కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయా : రెజీనా

ఇండస్ట్రీకి వచ్చిన 14 ఏళ్ల తర్వాత బాలీవుడ్ పరిశ్రమలోకి అడుగుపెట్టారు నటి రెజీనా. ప్రస్తుతం హిందీలో రెండు సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో దక్షిణాది నటీనటులు కొనసాగడం కష్టమన్నారు. భాష రాకపోవడం వల్ల తాను ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు చెప్పారు. "నేను 9 సంవత్సరాల వయసు నుంచి నటించడం ప్రారంభించాను. 25 ఏళ్లుగా ఎన్నో సినిమాలు, ప్రకటనల్లో నటించాను. కాబట్టి నాకు ఇండస్ట్రీ మీద అవగాహన ఉంది. పరిశ్రమలో నటిగా ఉండడం.. ముఖ్యంగా బాలీవుడ్‌లో దక్షిణాది నటిగా కొనసాగడం చాలా కష్టం. నేను హిందీ సినిమా కోసం ఆడిషన్ ఇచ్చినప్పుడు ఈ భాష మాట్లాడగలనో, లేదో అని చూశారు. దక్షిణాది సినిమా పరిశ్రమలో ఈ విషయాన్ని పట్టించుకోరు. ఏ భాషకు చెందినవారినైనా ఎంపిక చేసుకుంటారు. అందుకే కోలీవుడ్, టాలీవుడ్‌లలో ఇతర భాషలకు చెందిన ఎంతోమంది నటీనటులు అగ్ర తారలుగా ఎదిగారు. నేను హిందీ సరిగ్గా మాట్లాడలేకపోయినందున ఎన్నో అవకాశాలు కోల్పోయాను. నేను పంజాబీ అమ్మాయిగా నటించలేను. కానీ, ఒక పంజాబీ అమ్మాయి మాత్రం దక్షిణాది నటిగా చేయగలదు. నా విషయంలో అదే జరిగింది. నార్త్‌లో నటిస్తున్న హీరోయిన్‌లే సౌత్ ఇండియన్ సినిమాల్లోనూ నటిస్తున్నారు" అని చెప్పారు. సినిమాల విషయానికొస్తే.. రెజీనా ఇటీవల 'విదాముయార్చి'లో కనిపించారు. అగ్ర కథానాయకుడు అజిత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాను మగిజ్ తిరుమేని తెరకెక్కించారు. త్రిష, రెజీనా కీలకపాత్రల్లో కనిపించారు. ప్రస్తుతం రెజీనా రెండు హిందీ సినిమాలు, ఓ తమిళ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నారు.



## బాలీవుడ్ ఆ విషయంలో విఫలమైంది

### - పంకజ్ త్రిపాఠి

'మీర్జాపూర్'తో అన్ని భాషల్లోనూ అభిమానులను సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటుడు పంకజ్ త్రిపాఠి. ఇందులో కలీన్ భయ్యాగా నటించి మెప్పించారు. తాజాగా ఆయన బాలీవుడ్ గురించి చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. ప్రేక్షకులను ఎప్పటికీ గుర్తుండిపోయే కథలను తెరకెక్కించడంలో బాలీవుడ్ విఫలమైందన్నారు. "ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే సినిమాలను రూపొందించాలి. 90ల్లో అలాంటి కథలే ఎక్కువగా తెరకెక్కాయి. వాటికి ప్రేక్షకులు కనెక్ట్ అయ్యేవారు. ఆ సినిమాలను కుటుంబసమేతంగా చూసి ఆనందించేవారు. ఆ మ్యాజిక్ ఇప్పటి కథల్లో లేదు. వినోదం కోసం సినిమాలను చూస్తున్నారంతే గానీ.. పాత్రలతో కనెక్ట్ కావడం లేదు. కథలో బలం ఉంటే ఆ సినిమా ఎన్నిసార్లు రిలీజ్ చేసినా హిట్ అవుతుంది. నేను నటించిన 'బరేలీ కీ బర్ఫీ' చిత్రం ఇటీవల కూడా రీరిలీజై మరోసారి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది" అని గుర్తుచేశారు. ఒకే జానర్‌లో సినిమాలు తీసినా అవి విజయం సాధించవని పంకజ్ త్రిపాఠి అన్నారు. "గతంలో హారర్ జానర్‌లో విడుదలైన 'స్త్రీ' గొప్ప విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత అదే జానర్‌లో ఎన్నో చిత్రాలు తెరకెక్కాయి. ఒక సమయంలో ప్రేక్షకులు వాటిని చూసి భయపడలేదు.. నవ్వుకున్నారు. ప్రయోగాత్మక సినిమాలను తెరకెక్కించలేకపోతే ప్రేక్షకులు విసుగు చెందుతారు" అని పంకజ్ త్రిపాఠి చెప్పారు. మీర్జాపూర్ తర్వాత తనకు కలీన్ భయ్యా లాంటి పాత్రలు ఎన్నో వచ్చాయని చెప్పిన ఆయన వాటిని తిరస్కరించినట్లు తెలిపారు. ఇక యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన మీర్జాపూర్ సిరీస్ త్వరలోనే సినిమాగా రానుంది. పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, దివ్యేందు శర్మ, అలీ ఫజల్, శ్రియ పిల్గోంగర్, హర్షిత గౌర్ తదితరులు నటించిన ఈ సిరీస్ మూడు భాగాలుగా వచ్చి అలరించింది. వీటికి భారీ వ్యూస్ రావడంతో నాలుగో భాగాన్ని సినిమాగా తెరకెక్కించనున్నారు.



## కథ బాగుంటే బామ్మ పాత్ర అయినా చేస్తా : రష్మిక

అగ్రహీరోల సరసన నటిస్తూ వరుస విజయాలను తన ఖాతాలో వేసుకుంటున్నారు నటి రష్మిక. తాజాగా 'ఛావా'తో ప్రేక్షకులను పలకరించి మెప్పించారు. ఈ సినిమా విడుదల నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను జీవితాన్ని సీరియస్‌గా తీసుకోనని.. ఏదో శక్తి తనను నడిపిస్తుందని నమ్ముతానని చెప్పారు. "ప్రతి దాని గురించి ఆలోచించడం ప్రారంభిస్తే జీవితం చాలా కష్టతరమవుతుంది. అందుకే నేను దేన్నీ సీరియస్‌గా తీసుకోను. కాలంతోపాటు ముందుకు సాగుతాను. నిజాయతీగా నా పని చేసుకుంటూ పోతాను. ఎవరైనా సినిమా కోసం సంప్రదించినప్పుడు కథకు ప్రాధాన్యమిస్తా. కథ బాగుంటే నలుగురు పిల్లల తల్లిగానైనా నటిస్తాను. బామ్మ పాత్ర చేయడానికి కూడా వెనుకాడను. కథ నచ్చి అందులో నేను భాగం కావాలనుకున్నప్పుడు ఇలాంటి పట్టింపులు ఉండవు. నా సినిమాల విజయం వెనక ఎలాంటి ప్రణాళికలు లేవు. అదృష్టవశాత్తూ అవి ప్రేక్షకాదరణ పొందుతున్నాయంతే. అలాంటి గొప్ప కథల్లో భాగం కావడం నా అదృష్టం. ప్రేక్షకులు ఆ పాత్రల్లో నన్ను ఇష్టపడుతున్నందుకు ఆనందంగా ఉంది. సినిమాల విజయం మన చేతిలో ఉండదు" అని చెప్పారు. ఇక తన తాజా చిత్రం 'ఛావా' గురించి రష్మిక మాట్లాడుతూ.. "హీరోలందరూ ఇలాంటి కథలో భాగం కావాలని కోరుకుంటారు. ఛత్రపతి శివాజీ మహరాజ్, ఆయన కుమారుడు శంభాజీ మహరాజ్ గురించి మనం పుస్తకాల్లో చదివినప్పుడు భావోద్వేగాలు తెలియవు అని అన్నారు.

## యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్

ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణదారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్ గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళ్లు..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను



రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్.



## ఎంఎస్ నారాయణ చివరి క్షణాలు..

### ఎప్పటికీ మర్చిపోను : బ్రహ్మానందం

కమెడియన్, దివంగత ఎంఎస్ నారాయణ చివరి క్షణాలను ఎప్పటికీ మర్చిపోనని ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. ఎంఎస్ నారాయణ ఆస్పత్రిలో ఉన్న రోజులను తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన గుర్తుచేసుకున్నారు. "ఎంఎస్‌తో నాకెంతో మంచి అనుబంధం ఉంది. నన్ను అన్నయ్యా అని పిలిచేవాడు. అతనికి ఎంతోమందితో పరిచయాలు ఉన్నాయి. రక్తసంబంధీకులు, స్నేహితులు ఎంతోమంది ఉన్నారు. కానీ, వారందరూ ఉన్నప్పటికీ చివరి క్షణాల్లో నన్ను చూడాలని అనుకున్నాడు. ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న సమయంలో మాట్లాడలేనప్పటికీ ఒక కాగితంపై 'బ్రహ్మానందం అన్నయ్యని చూడాలని ఉంది' అని రాసి తన కుమార్తెకు ఇచ్చాడు. అది చూసి ఆమె వెంటనే నాకు ఫోన్ చేసి విషయం చెప్పింది. ఆ సమయంలో నేను గోపీచంద్ సినిమా షూట్‌లో ఉన్నా. విషయం విన్న వెంటనే ఎవరికీ సమాచారం ఇవ్వకుండా అక్కడినుంచి ఆస్పత్రికి వెళ్లిపోయా. నన్ను చూడగానే తను కన్నీళ్లు పెట్టుకున్నాడు. నా చేయి గట్టిగా పట్టుకున్నాడు. ఆ క్షణాన్ని నేను మర్చిపోలేను. ఎంత ఖర్చైనా ఫర్వాలేదు నయం చేయమని వైద్యులకు చెప్పా. ఆ తర్వాత కుటుంబసభ్యులతో మాట్లాడి షూట్‌కు బయలుదేరా. మధ్య దారిలో ఉండగానే.. తను చనిపోయినట్లు వార్తలు వచ్చాయి" అని బ్రహ్మానందం ఎమోషనల్ అయ్యారు. ఆన్‌లైన్ థంబ్‌నైల్స్‌ను ఉద్దేశించి కూడా మాట్లాడారాయన. డబ్బు సంపాదించడం, జీవన పోరాటంలో భాగంగానే సోషల్‌మీడియా యూజర్లు కొంతమంది నెగెటివ్ థంబ్‌నైల్స్ పెడుతుంటారని తాను వాటిని పెద్దగా పట్టించుకోనని అన్నారు.

## చాలామంది హీరోయిన్లు తిరస్కరించారు

### 'లవ్ టుడే' ప్రదీప్ రంగనాథన్

'లవ్ టుడే'తో హీరోగా, దర్శకుడిగా అటు కోలీవుడ్‌లో, ఇటు టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేశారు నటుడు ప్రదీప్ రంగనాథన్. ఆయన నటించిన కొత్త సినిమా 'డ్రాగన్'. తెలుగులో 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' పేరుతో ఈ నెల 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ప్రదీప్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "లవ్ టుడే' సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం సంప్రదిస్తే చాలామంది తిరస్కరించారు. పెద్ద హీరోలతోనే చేసేందుకు వారు ఆసక్తి చూపించారు. అలా చివరకు ఇవానాను ఎంపిక చేశాం. అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్‌తో కలిసి నేను 'డ్రాగన్'లో నటించాను. ఇప్పుడు ఓ మెట్టు పైకి ఎక్కాననిపిస్తోంది. నా కాలేజ్ రోజుల్లో.. అనుపమ నటించిన 'ప్రేమమ్' విడుదలైంది. ఆమె ఇప్పుడు నా పక్కన నటించడం చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు. తనపై వచ్చే నెగెటివిటీ గురించి ఇటీవల ఓ ఈవెంట్‌లో ప్రదీప్ స్పందించారు. తనపై బురదజల్లేందుకు ఓ బృందం ఎప్పుడూ ప్రయత్నిస్తుంటుందని, అయినా దాన్ని పట్టించుకోనన్నారు. "ఏదైనా మొక్క పెద్దదైనప్పుడు కొందరు దాని ఆకులు కోస్తారు, కొందరు కొమ్మలు నరుకుతారు. కానీ, రోజులు గడిచేకొద్దీ దాని వేరులు నేలలో బలంగా నాటుకుపోతుంటాయి. నా విషయంలోనూ అంతే" అని పేర్కొన్నారు. 'లవ్ టుడే'కు ముందు 'కోమలి' చిత్రానికి దర్శకత్వం వహించారు ప్రదీప్. అది కూడా కోలీవుడ్‌లో విజయం అందుకుంది. మరోవైపు అతడు నటిస్తున్న సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ మూవీ 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. విఘ్నేశ్ శివన్ దర్శకుడు. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463